# Sri Krishnadevarayalu Jayanthi Celebrated at Dravidian University

తేది:16.02.2019

ద్రావిడ విశ్వవిద్యాలయంలో శ్రీకృష్ణదేవరాయుల జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వర్శిటీ తెలుగు అనువాద మరియు అధ్యయన శాఖ ఆధ్వర్యంలో భాషా భవనంలోని సెమినారు హాలులో శ్రీకృష్ణదేవరాయల జన్మదినోత్సవం సందర్భంగా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భాషా భవనం ముందు వున్న శ్రీకృష్ణదేవరాయుల విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వర్శిటీ ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.పెంచలయ్య మాట్లాడుతూ... దక్షిణ భారతదేశం మొత్తాన్ని ఏకఛత్రాధిపత్యంగా పరిపాలన చేసి, హంపి విజయనగర సామ్రాజ్య చక్రవర్తిగా ఆయన చేసిన సేవలను వివరించి కొనియాడారు. ఈ సమావేశానికి ఆత్మీయ అతిథిగా విద్యా విషయక పీఠాధిపతి ఆచార్య జి..ఎల్.నారాయణప్ప, విశిష్ట అతిథిగా ఇన్‌చార్జ్ పీఠాధిపతి ఆచార్య కె.శ్రీదేవి, కీలకోపన్యాసం ఆచార్య జె.వి.సత్యవాణి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.





